# దామరచర్ల పీహెచ్సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- డ్యూటీ డాక్టర్ సిబ్బంది లేకపోవడంపై ఆగ్రహం...!
- 24 గంటల ఆసుపత్రిలో ఒక్కరే సిబ్బంది పై మండిపాటు..
- షోకాజ్ నోటీస్ ఇవ్వాలంటూ అధికారులకు ఆదేశం...!!






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 10 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10






# ముగిసిన ...
# నామినేషన ఘట్టం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 23 మంది
- అభ్యర్థులు 50 నామినేషన్లు దాఖలు
- ఈ నెల 27న పోలింగ్ వచ్చే నెల 3న కౌంటింగ్
- 12 జిల్లాల పరిధిలో 200
- పోలింగ్ బూత్ ల ఏర్పాటు
- పెరిగిన ఓటర్లు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ఘట్టం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించారు. ఈ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన నోటిఫికేషన్ అధికారికంగా



మోసపోయిన బాధితుల..

## సమస్యలను పరిశీలించిన ఎస్పీ

జిల్లా పోలీస్ కార్యాలయం గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

7లో..

ఓట్లు బీసీలవి ...

## సీట్లు రెడ్లవా ?



ఇప్పటికే చట్టసభల్లో 43 మంది రెడ్లు
మరో రెడ్డి గెలిస్తే సంఖ్య 44 కు చేరుతుంది
ఎమ్మెల్సీగా పూల రవీందర్ ని గెలిపించాలి
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

## అనుమతి నిల్ రవాణా ఫుల్

యద్దేచ్ఛగా ఎర్ర మట్టి రవణా
మాకేమి తెల్వదు అంటున్న అధికారులు
ఆర్ ఐ ఫీల్డ్ మీదికి వెళ్ళరు ఎస్ఐ
వెహికల్స్ ఆపి చెక్ చేయరు
నాయకుల అండదండలతో యథేచ్ఛగా రవాణా,
అని స్థానికుల ఆరోపణ



3లో..

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే: రవీంద్ర కుమార్ నాయక్



**చింతపల్లి ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)** చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామానికి చెందిన గ్యార అమరేందర్ రవీల దంపతుల చిన్నారులు అక్షిత, అక్షర, సాత్విక్ ల నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమం మండల కేంద్రంలోని కె. ఎస్. వి గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ హాజరై అమరేందర్ కుటుంబ సభ్యులను ఆశీర్వధించారు. చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఉజ్జిని కిషన్ రావు, ఉజ్జిని కొండల్ రావు, పార్టీ నాయకులు పూల వెంకటయ్య,పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీమేధ జూనియర్ కళాశాల పదోవ వార్షికోత్సవ వేడుకలు

### - విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల శ్రీమేధ జూనియర్ కళాశాల పదోవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధించవచ్చునని అన్నారు. జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా దగాలని,తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరేంతవరకు విశ్రమించవద్దని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో కళాశాల కరస్పాండెంట్ బిట్టు నాగేశ్వరరావు,ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్,డైరెక్టర్లు రెబ్బ కృష్ణమూర్తి,సుధాకర్ రెడ్డి,బిట్టు హరీష్,లెక్చరర్లు, సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో తరలి వెళ్లిన తిరుపతమ్మ, గోపయ్య స్వాములు


### పాదయాత్రగా పెనుగంచిప్రోలు తరలి వెళ్తున్న స్వాములు



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ,గోపయ్య స్వామి సన్నిధానానికి 41 రోజులపాటు దీక్ష చేసిన స్వాములు ఇరుముడి తో జాతీయ రహదారి వెంట అమ్మ శరణం తిరుపతమ్మ శరణం, స్వామి శరణం గోపయ్య శరణం అంటూ భజనలు చేసుకుంటూ పాదయాత్రగా అమ్మవారికి ఇరుముడి సమర్పించి దర్శించుకునేందుకు స్వాములు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారు. కాగా దారి వెంట భక్తులు దీక్ష స్వాములకు పూలు జల్లుతూ స్వాగతం పలుకుతున్నారు.

# టోల్గేట్ యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలి..

### తహసిల్దార్ కార్యాలయ ఎదుట సిపిఐ ధర్నా అనంతరం వినతి పత్రం సమర్పణ



**నేరేడుచర్ల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి).** నేరేడుచర్ల మండల పరిధిలోని చిల్లేపల్లి టోల్గేటు యాజమాన్యం యొక్క నిర్లక్ష్య వైఖరి ని నిరసిస్తూ, వారి పై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... టోల్గేట్ ఏర్పాటు చేసిన నాడు నాకీ యాజమాన్యం మరియు ఆనాటి ప్రజాప్రతినిధులు స్థానికులకు టోల్ ఫ్రీజ్ ఉండదని బహిరంగంగా ప్రకటించారని, ఇప్పుడు ఆ నిబంధనలను ఎందుకు అతిక్రమించారో ప్రజలకు తెలియజేయాలని నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రవర్తిస్తూ స్థానిక ప్రజానీ కానికి వ్యతిరేకంగా, స్థానిక రాజకీయ నాయకులకు ప్రజా ప్రతినిధులకు, వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న టోల్గేట్ యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని, టోల్ గేటుకు 20 కిలోమీటర్ల పరిధి మేరకు ఉచిత వాహన ప్రయాణ సౌకర్యం కల్పించేంతవరకు ఉద్యమిస్తామని, తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేయాలని లేని యెడల ఈనెల 15వ తేదీ నుంచి సిపిఐ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ , యువజన సమాఖ్య నాయకులు నక్క వెంకట్, జాన్ సైదా, జాన్ మహమ్మద్, కరిష్మా, హస్మ, శైలజ పాల్గొన్నారు

# ఎస్ ఆర్ ఎస్ పి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** మోతే,చివ్వెంల,నడిగూడెం మునగాల మండలాల్లో ఎండిపోతున్న రైతుల వరి పంటలను ఎస్ ఆర్ ఎస్ పి కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ గ్రామీణ పేదల సంఘం తరపున సోమవారం నాడు నీటిపారుదల శాఖ ఎస్ఇ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య మాట్లాడుతూ యాసంగి పంటలకి విడతలవారీగా నీళ్లు విడుదల చేస్తామని చెప్పి స్వయంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమారి రెడ్డి ప్రకటించారని,మోతే, చివ్వెంల,నడిగూడెం,మునగాల మండలాల్లోని రైతులు తమకున్న బోర్లు,బావులు,చెరువులను ఉపయోగించుకొని వరి నాట్లను వేసుకున్నారని,నేడు భూగర్భ జలాలు ఇంకిపోవడంతో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఎకరానికి ముప్పై వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. భూగర్భ జలాలు ఎండిపోయి బోర్లలో బావులలో చెరువులలో నీళ్లు లేక ఎస్సారెస్పీ కాలంలో నీళ్లు రాక వచ్చిన నీళ్లు కాలువల పైన ఉన్న రైతులకు సరిపోకపోడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. పెట్టిన పెట్టుబడి నష్టపోయి,అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడుతున్నదని,కాబట్టి ప్రభుత్వం తక్షణమే విడతలవారీగా కాకుండా పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి ఎండిపోతున్న రైతుల వరి పంట పొలాలను కాపాడాలని గ్రామీణ పేదల సంఘం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నామవరం చెరువును రిజర్వాయర్ చేసి పాలేరు నుంచి నీళ్ళని లిఫ్ట్ చేసి ఇక్కడి ప్రాంత చెరువులను నింపి రైతులకు నీళ్లు అందివ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ అంగీకరిస్తూ గతంలో కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి పాలేరు నుండి నామవరం చెరువు వరకు పాదయాత్ర కూడా చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఉన్నప్పటికిని దీని ఉసే లేదని అన్నారు. కాబట్టి తక్షణమే ఈ ప్రాంత రైతుల పంటలు ఎండిపోకుండా ఎస్సారెస్పీ కాలడం ద్వారా పూర్తిగా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో గ్రామీణ పేదల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య,ఉపాధ్యక్షులు ముప్పాని లింగారెడ్డి,సహాయ కార్యదర్శి ఉప్పల మల్లయ్య,సభ్యులు పాలకూరి యల్లయ్య,నల్లగొండ వెంకన్న,బైరి వెంకన్న,మల్లయ్య,బాలు,నారాయణ రెడ్డి,సునీల్,రమేష్ బాబు,యల్లయ్య,వీరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి - బిఆర్ఎస్



**చింతలపాలెం ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పోరాడి సత్తా చాటాలని బిఆర్ఎస్ మండల పార్టీ నిర్ణయించింది. చింతలపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాబోయే మండల ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికలలో, అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కలిసి కట్టుగా పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు, పెరుగు సుబ్బారావు, గోపిరెడ్డి శివారెడ్డి, పోతంశెట్టి శ్రీనివాసరావు, చిలకల రోశిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కందుల రామకోటిరెడ్డి, షేక్ మైబల్లి, అమర బోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సారాయి తయారీదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాం ఎస్సై గోపాలకృష్ణ



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):.** మండల పరిధిలోని జల్మల్ కుంట తండా గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రం వద్ద అక్రమంగా సారాయి తయారు వ్యాపారం నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో వెంటనే స్పందించిన సబ్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ సిబ్బందితో వెళ్లి సారాయి తయారు చేయడానికి ఉపయోగించిన 40 లీటర్ల ఊరవేసిన బెల్లం పానకమును పరబోసి అతని పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై గోపాలకృష్ణ మాట్లాడుతూ, మండల పరిధిలోని అక్రమంగా సారాయి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇలాంటి వ్యాపారాలు నిర్వహించడం వల్ల యువత చెడు దారులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రవీణ్, లింగరాజు, రామాంజనేయులు, సాయిలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

**- అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి : పందుల రాజేష్ గౌడ్**

**- అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తాం : కొలను శ్రీనివాస్ రెడ్డి**

**చౌటుప్పల్ ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని పందుల రాజేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం అల్లాపురం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశం లో స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జిలుగా పందులు రాజేష్ గౌడ్, బండమిది వెంకటేష్ లు పాల్గొని మాట్లాడారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పని చేయాలన్నారు. అనంతరం అల్లాపురం తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలపై గ్రామంలోని కడప గడపకు తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేసి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆర్థ జనార్దన్ రెడ్డి,మాజీ సర్పంచ్



కొలను శ్రీనివాస్ రెడ్డి, భూతం ముత్యాలు,సరకంటి పద్మా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బొడ్డు జంగయ్య,టేకుల దామోదర్ రెడ్డి,సురకంటి యది రెడ్డి,రసాల మహిపాల్ రాచకొండ మల్లేష్,ముత్యాల ప్రతాప్ రెడ్డి,సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి,ఆర్థ రామ్ చంద్ర రెడ్డి,ఫకీరు గోవర్ధన్ రెడ్డి,ముత్యాల కృష్ణ రెడ్డి,ఆర్థ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి నిల్ రవాణా ఫుల్

**యద్దేచ్ఛగా ఎర్ర మట్టి రవణా**

**మాకేమి తెల్వదు అంటున్న అధికారులు**

**ఆర్ ఐ ఫీల్డ్ మీదికి వెళ్ళరు ఎస్ఐ వెహికల్స్ ఆపి చెక్ చేయరు**

**నాయకుల అండదండలతో యథేచ్ఛగా రవాణా, అని స్థానికుల ఆరోపణ**





**పాలక వీడు, ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ):**సూర్య పేట జిల్లా పాలకీడు మండలంలోని ఎల్లాపురం లో పంట పొలాలలో ఉన్న మట్టినీ కొంత మంది అక్రమార్కులు అక్రమార్జన ధ్యేయంగా మండలాలు దాటిస్తున్నారు. ప్రదేశాలను బట్టి భూములకు డిమాండ్ ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది. ఇండ్ల నిర్మాణానికి రియల్ ఎస్టేట్ భూములు చదును చేయడానికి మట్టికి డిమాండ్ పెరిగింది. దింతో ప్రభుత్వభూములు ఖాళీ స్థలాలపై మట్టి మాఫియా కన్నుపడింది. దగ్గరగా ఉన్న మట్టి గుట్టలను కరగదిస్తున్నారు. ప్రతి రోజు కొన్ని వందల టిప్పర్లు, రాత్రికి రాత్రే తరలిస్తున్నారు. ప్రభుత్వ, పట్టా భూములు రెవిన్యూ శాఖ అనుమతి లేకుండానే మట్టిని తరలిస్తున్నారు. ఎల్లాపురం గ్రామం నుండి మట్టి మాఫియా తోడేస్తున్న అధికార యంత్రంగం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. దందా అంత అధికారుల కనుసన్నలో జరుగుతుందనే అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.

**రాత్రి, పగలు తవ్వకాలు**

మట్టి తవ్వకాలు తరలింపు అంతా అర్ధరాత్రి వేళల్లోనే చేపడుతున్నారు అధికారుల నిఘా తక్కువ ఉండడంతో రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజాము వరకు ఎర్ర మట్టిని తరలిస్తున్నారు. ఎల్లాపురం నుండి. జాన్ పహాడ్ దర్గా మీదుగా దామర్లచర్ల రోడ్డులో ఉన్న వెంచర్ కి, నేరేడుచర్ల వైపు వెంచర్లకి మట్టిని తరలిస్తున్నారు. సహజ వనరులైన మట్టిని తరలించడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చివరికి గ్రామంలోని పట్టా భూముల అటవీ ప్రాంతం కూడా వదలకుండా తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. తాశీల్దార్ కమలాకర్ : మట్టి తరలించటానికి మా దగ్గరనుండి ఎవ్వరికి పరిమీషన్ ఇవ్వలేదు, మా దగ్గరకు ఏ వ్యక్తి రాలేదు. మండల రెవెన్యూ అధికారి అయి ఉండి మాకు ఏమి సంబంధం లేదు వారిని మైనింగ్ అధికారులు చూసుకోవాలి అని నిర్లక్ష్యం గా సమాధానం చెప్పటం జరిగింది. ఎస్ ఐ లక్ష్మి నర్సయ్య : మట్టి తోలాకం గురించి ఎస్ ఐ ని విలేకర్లు అడగగా మాకు ఇలాంటి అధికారం లేదు, రెవెన్యూ డిపార్ట్ మెంట్ వాళ్ళు మాకు రాత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చి, ఆర్ ఐ ని పంపితే మేము యాక్షన్ తీసుకొంటాము అని అన్నారు.

# రూ. 25 లక్షల అపహరణ

**ఒకే స్పాట్, దర్యాప్తు ప్రారంభం**



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి ):** జాతీయ రహదారి 65 సినీ పక్కిలో చోరీ. బస్సులోంచి రూ. 25 లక్షలు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. నల్గొండ జిల్లా నార్కట్పల్లి పట్టణ శివారులోని పూజిత హెూటల్ దగ్గర చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తేదీ 8వ తారీకు రాత్రి 11 గంటల సమయంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి రూ. 25 లక్షల నగదును తన బ్యాగులు ఉంచుకొని చెన్నైలోని అన్నా నగర్ లో ప్రైవేట్ బస్సులో ఎక్కి హైదరాబాద్ కు వెళుతుండగా మార్గ మధ్యలో నల్గొండ జిల్లా నార్కట్పల్లి పట్టణంలోని జాతీయ రహదారి 65 రోడ్డు పక్కన గల పూజిత హెూటల్ దగ్గరలో ఆదివారం 9 గంటల 30నిమిషాలకు బస్సును ఆపగా వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన వద్ద ఉన్న డబ్బుల బ్యాగు ను సీట్లోనే ఉంచి మూత్ర విసర్జన కోసం కిందకు వచ్చి మళ్లీ వెళ్లి చూసుకునేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు అతని బ్యాగ్ నుండి రూ. 25 లక్షల రూపాయలు అపహరించారని ఫిర్యాదు చేయగా నార్కట్పల్లి పట్టణ ఎస్ఐ డి.క్రాంతి కుమార్ కేసునమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు.

**ఒకే స్పాట్, మరోసారి సినీ పక్కలో చోరీ...**

జాతీయ రహదారిపై పక్కనే ఉన్న పూజిత హెూటల్ లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు తరచుగా ఉదయం అల్పాహారం కోసం మరియు రాత్రి భోజనం కోసం వాహనాలు నిలుపుతారు. ఇది సాధారణమైనప్పటికీ అదే హెూటల్ సమీపాన. 2019 సంవత్సరంలో మరియు 2021 సంవత్సరంలో ప్రైవేటు ట్రావెల్ బస్సులో నగదు తో పాటు ప్రయాణం చేయడము. నగదును బస్సులో పెట్టేసి కిందకి దిగడం. ఆ బస్సుకు పక్కన ఒక కారు ఉండడం అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు నేరుగా బస్సులోకి ఎక్కడము పైసలు ఉన్న బ్యాగును తీసుకొని వెళ్లడం యధావిధిగా మూడోసారి “సినీ పక్కిలో “ చోరీ చోటు చేసుకుంది. ఈ చోరి వెనకాల, ఉన్న మర్మం ఏమిటి?. ప్రస్తుతం ఉన్న తరుణంలో నగదును తీసుకొని వెళ్లకుండా నేరుగా బ్యాంకు ద్వారా ట్రాన్స్ఫర్ చేసుకునే అవకాశం ఉండగా ఈ ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ఎక్కడము. బస్సులో పెట్టి కిందికి దిగడం, ఎత్తుకు వెళ్లడం అంత డ్రామా గా ఉందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనిపై పోలీసులు ప్రతిసారి సీసీ కెమెరా పర్యవేక్షించడం, కేసు నమోదు చేయడం పరిపాటిగా మారిపోయింది.

**పోలీసులు కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం..**

జాతీయ రహదారిపై వాహనాలు నిలిపి. మలమూత్ర విసర్జన కోసం, అల్పాహారం కోసం ప్రైవేట్ బస్సులు, సాధారణ విషయం అయినప్పటికీ ఒకే కేసును ఒకే తరహాలో.. గత రెండు పర్యాయాలు జరగడం అదే తరహాలో తాజాగా ఆదివారం జరగడం కూడా చోటు చేసుకోవడంపై, పోలీసులు హెూటల్ పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించడం, ఆ వ్యక్తిని ఎవరు నగదును ఎక్కడ నుంచి ఎక్కడికి తీసుకు వెళ్తున్నాడు. బస్సు లోనే పెట్టి ఎందుకు కిదికి దిగాడు. దీని వెనక ఉన్న మర్మమేంటి అనే కోణంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు..

# శివాలయం నూతన కమిటీ సమావేశం



**హాలియా,ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి) :** హాలియా పట్టణంలోని శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం నిర్వహణ కమిటీ అధ్యక్షులు చేరుపల్లి ముత్యాలు ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 26 నుంచి నిర్వహించే శివరాత్రి ఉత్సవాలలో చేపట్టే కార్యక్రమాలు అలాగే ఉత్సవాల నిర్వహణకు, దేవస్థానం అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం స్వామివారి విరాళాల హుండీని లెక్కించగా రూ. 26 వేల 780 రూపాయలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ముజ్జ శ్రీహరి,అంకి శెట్టి రమేష్,పిల్లి తిరుపతయ్య,మంద నర్సిరెడ్డి, గౌరవ సలహాదారులు పిట్టల శంకర్, ప్రధాన కార్యదర్శి వర్ర వెంకటరెడ్డి,పూజారి బైరుప్పల్ వినోద్, కాకునూరి చిన్న నారాయణ,బందిలి సైదులు, వర్కాల శ్రీనివాసరెడ్డి, కొమ్మనబోయిన చంద్ర శేఖర్, పాండు నాయక్,బూడిద గోవిందు, బండి రమేష్,వడ్డే సతీష్ రెడ్డి, దుర్గారావు,శివ నారాయణ,కోట శ్రీను చౌదరి,దామెర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక శ్రీలక్ష్మి ట్రేడర్స్ ప్రారంభం

**- నాణ్యమైన వస్తు సేవలు అందించాలి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** నాణ్యమైన వస్తువు సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని సామాజిక కార్యకర్త జంపాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ సమీపంలో సుంకరి రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేణుక శ్రీలక్ష్మి ట్రేడర్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి ట్రేడర్స్ సేవలను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ప్రొప్రైటర్ సుంకరి రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన తమ షాపు నందు అన్ని రకాల కంపెనీల పెయింట్స్ లభించునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ సుంకరి రాజు,శ్రీలక్ష్మి,జంపాల వెంకటేశ్వర్లు, పేర్వాల లక్ష్మణరావు,మాధవరం అనిల్,రౌతు చంద్రశేఖర రావు,నేలపట్ల శ్రీను,వాసు,మేడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సైదాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ( ప్రజ జ్యోతి )** మండలంలో గుండ్లబావి గ్రామపంచాయతీ పరిధి సైదాబాద్ లో గ్రామశాఖ అధ్యక్షుడు గంగాపురం వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సైదాబాద్ స్థానిక సంస్థల ఇన్చార్జిలుగా బొబ్బిళ్ళ మురళి గౌడ్, దయాకర్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం వారు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో గుండ్లబావి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**హాలియా,ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి)** హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అసిస్టెంట్ రిజిస్టర్ మురళి చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పండించిన కందులను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత,మార్కెట్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,ఏఈఓ కళ్యాణ్ మార్కెట్ డైరెక్టర్ షేక్ గౌస్,సహకా ర సంఘం సిబ్బంది మన్నే శంకర్, జానకిరాములు,శ్రీనయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్లు దాఖలు**
**ఈ నెల 27న పోలింగ్**
**వచ్చే నెల 3న కౌంటింగ్**
**12 జిల్లాల పరిధిలో 200 పోలింగ్ బూత్ ల ఏర్పాటు పెరిగిన ఓటర్లు**





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ఘట్టం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించారు. ఈ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన నోటిఫికేషన్ అధికారికంగా 3వ తేదీన వెలువడింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలోని 12 జిల్లాలు, 191 మండలాలు ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలోకి రానుండగా పోటీ చేసే అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్ లో నామినేషన్లను సమర్పించారు. ఈనెల 3 తేదీ నుండి చివరి రోజైన 10వ తేదీ వరకు మొత్తం 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల ఘట్టం ముగియడంతో నేడు నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణ 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 200 పోలింగ్ కేంద్రాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. 3న ఓట్ల లెక్కింపుతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది.

**చివరి రోజు భారీగా నామినేషన్లు...**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజైన సోమవారం 18 మంది అభ్యర్థులు 27 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో భారతీయ జనతా పార్టీ తరఫున పులి సరోత్తమ్ రెడ్డి 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ తరఫున 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా ఏక్తా పార్టీ తరఫున బండారు నాగరాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. దామెర బాబురావు, ఏలే చంద్రమోహన్, పింగిలి శ్రీ పాల్, ఎస్. సుందర్రాజు, పూల రవీందర్, డాక్టర్ కొల్లిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తం రెడ్డి లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కొక్కరు 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, తాటికొండ వెంకట రాజయ్య, పన్నాల గోపాల్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జెట్టి శంకర్, బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి, తండు ఉపేందర్లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. నామినేషన్లకు చివరి రోజు పలువురు ముఖ్యులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో కలిసి వచ్చి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్ ను దాఖలు చేశారు.

**పెరిగిన 886 మంది ఓటర్లు...**

ఈ నెల 27వ తేదీన జరగనున్న పోలింగ్ కు సంబంధించి ఓటరు తుది జాబితాను సిద్ధం చేశారు. గతేడాది డిసెంబరు 31వ తేదీ నాటికి ముసాయిదాను విడుదల చేయగా.. ఆ తరువాత జనవరి 31వ తేదీ వరకు కూడా కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశా న్నిచ్చింది. దీంతో అప్పుడున్న ఓటర్ల సంఖ్యకు అదనంగా కొత్త ఓటర్లు వచ్చి చేరారు. దీంతో ఉపాధ్యాయు ఎమ్మెల్సీ స్థానానికి ఓటర్ల సంఖ్య పెరిగింది. డిసెంబరు 31 నాటికి ఉపాధ్యాయ ఓటర్లు 24905 మంది ఉండగా నేడు 12 జిల్లాలకు సంబంధించి 25797 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 15483 మంది పురుష ఓటర్ల కాగా 10314 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. నల్లగొండ లోని 4 డివిజన్ల కు సంబంధించి 4683 మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 2817 మంది, 1866 మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తంగా ఈ ఎన్నికల్లో 12 జిల్లాలలకి సంబంధించి 25797 మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయనున్నారు. 12 జిల్లాల పరిధిలో ఉన్న 200 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించేందుకు వీలుగా సిబ్బందికి తగిన శిక్షణ అందిస్తున్నారు. అన్ని జిల్లాల్లో కోడ్ అమలుతోపాటు అభ్యర్థుల ప్రచారాన్ని గమనించేందుకు పలు బృందాలను ఏర్పాటు చేశారు.

# ఓట్లు బీసీలవి సీట్లు రెడ్లవా ?

**ఇప్పటికే చట్టసభల్లో 43 మంది రెడ్లు**
**మరో రెడ్డి గెలిస్తే సంఖ్య 44 కు చేరుతుంది**
**ఎమ్మెల్సీగా పూల రవీందర్ ని గెలిపించాలి**
**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఓట్లు బీసీలవి సీట్లు మాత్రం రెడ్లవా అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పూల రవీందర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ మీడియా పాయింట్ వద్ద తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రెడ్ల ఆధిపత్యంతో బీసీలు సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే 43 మంది రెడ్లు చట్టసభలలో ఉన్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మరో రెడ్డిని గెలిపిస్తే వారి సంఖ్య 44 కు చేరుతుంది తప్ప వెనుకబడిన వర్గాలకు మాత్రం ఎవిలాంటిప్రయోజనం ఉండదని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నిక లో బీసీ అభ్యర్థిని గెలిపించి భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలిస్తాడని అందరికీ అర్థమయ్యేలా తీర్పును ఇవ్వాలని పిలుపునిచ్చారు. 2028 లో జరిగే శాసనసభ ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నిక సెమీ ఫైనల్ లాంటిదని తీన్మార్ మల్లన్న అభివర్ణించారు. ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన పూల రవీందర్ ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలంతా ఏకమై బీసీ రాజ్య సాధన కోసం పాటుపడాలని తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. బీసీ రాజ్య సాధన కోసం రాష్ట్రంలోని బీసీలంతా రాజకీయాలకతీతంగా ఏకతాటిపై నిలవాలని ఆయన కోరారు. కాగా నామినేషన్ కార్యక్రమానికి ముందు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ చౌరస్తా భాస్కర్ టాకీస్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**యువత స్వయం ఉపాధి నీ ఎంచుకోవాలి. ఎస్సై**

**నాగారం ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి.** యువత జీవితంలో ముందుకు సాగేందుకు స్వయం ఉపాధి నీ ఎంచుకోవాలి అని నాగారం ఎస్ ఐ ఐలయ్య అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో డి. వీరలక్ష్మణరాజు ఉపాధి కోసం ఏర్పరచుకున్న రాయల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఏర్పరచుకొని జీవితంలో అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. స్వయం ఉపాధి ఏర్పాటు వలన యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమకంటి సోమయ్య కొండ మల్లేష్ గుండ్ల తిరుపతి డి. వెంకన్న ఎల్లయ్య నరేష్ రవీందర్ జోసెఫ్ మహేష్ శివ చంద్రశేఖర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి యోగ పోటీలో ప్రతిభ కనబరిచిన నడిగూడెం యువకుడు

**జి. భాను ప్రసాద్.**



**నడిగూడెం ,ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి:** ఫిబ్రవరి 9 వ తేదీన రథ సప్తమి సందర్భంగా వ్యాస మహర్షి యోగ సొసైటీ వారు సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన శత సహస్ర సూర్య నమస్కారాల పోటీలో 25 సంవత్సరాల వయస్సు విభాగంలో నదిగూడెం మండల కేంద్రం కు చెందిన మొదటి ప్రయత్నంలోనే భాను ప్రసాద్ 852 సూర్యనమస్కారాలు చేసి మెరిట్ సర్టిఫికెట్ , మెడల్ సాధించి అందరిచే అభినందనలు పొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్త పరిచారు. భాను ప్రసాద్ తాత గారు నాదిగూడెంలో ఎన్ ఎస్ పి లో నాల్గవ తరగతి ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తూ 2004 లో కీర్తి శేషులు అయినారు. భాను ప్రసాద్ తల్లి ,తండ్రులు ఆనంద భాస్కర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పెన్పహాడ్ మండలంలో, తల్లి గీత హెల్త్ డిపార్టుమెంటు నడిగుడెం మండలంలో కె ఆర్ సి పురంలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం భాను పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ సూర్యాపేట లో ఉంటున్నాడు. తన ప్రతిభకు మిత్రులు, కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు హర్శిస్తూ, అభినందనలు తెలిపారు.

## మొండి బకాయి దార్ల షాపులు సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10, ( ప్రజాజ్యోతి ): –** మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దెలు చెల్లించని మొండి దుకాణదారులపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. నోటీసు ఇచ్చినా అద్దె చెల్లించని మొండి బకాయి దారుల దుకాణాలకు సీలు వేసే కార్యక్రమం సోమవారం ముమ్మరం చేశారు. కాంప్లెక్స్ లో 8 దుకాణదారులు గత 10 నుండి 20 నెలలుగా 10,29,170 రూపాయల బకాయిలున్నారు. దీంతో దుకాణం నెంబర్ 5, 6,13, 15, 45, 59, 74, 75లకు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ఆదేశాలతో అధికారులు సిబ్బందితో వెళ్లి తాళాలు వేసి సీలు వేశారు. అత్యధికంగా షాపు నంబర్ 45 ఉన్న అతను 1,99, 395రూపాయలు బకాయి ఉన్నట్టు అధికారులు తెలిపారు. అద్దె బకాయిదారులు ఇంకా ఉన్నారని నోటీసులిచ్చినా చెల్లించని వారీ షాపులు సీజ్ చేయనున్నట్టు, నిరంతరం కొనసాగిస్తామని కమిషనర్ తెలిపారు. దుకాణాల జప్తు కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాజి, జూనియర్ అసిస్టెంట్ ఎండి. మాజిద్, బిల్ కలెక్టర్ శ్రీనులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద తొలగించే పనులు 'స్వతంత్ర'తో చేపట్టిన మున్సిపల్ అధికారులు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10, ( ప్రజా జ్యోతి ): –** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో కుక్కల బెడద తప్పించే ప్రయత్నంలో భాగంగా మున్సిపల్ అధికారులు స్టెరిలైజ్ కార్యక్రమం సోమవారం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా కుక్కల కాటుకు పలువురు గురయి ఇబ్బందులు పడుతున్నారని అనేక సార్లు ఫిర్యాదులు చేశారు. ఎట్టకేలకు స్వతంత్ర అనే సంస్థ నిర్వాహకులు సోమవారం ఉదయం కుక్కలను వల వేసి పట్టుకునే కార్యక్రమం ప్రారంభించారు. పట్టుకున్న కుక్కలను వెంటనే నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టెరిలైజేషన్ కేంద్రానికి పంపి ఇంజెక్షన్లు ఇవ్వనున్న%శ్రీబ% కమిషనర్ ఎండీ. యూసుఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలు తెలిపారు. వీధి కుక్కలు, పెంపుడు కుక్కలను కూడ స్టెరిలైజ్ చేస్తామని, ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. స్టెరిలైజ్ వల్ల కుక్కలు కరిచే అవకాశాలు లేవని కరిచిన ఎలాంటి అనారోగ్యానికి గురి కారని పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 13న ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో మెగా జాబ్ మేళా

**- జాబ్ మేలా ను సద్వినియోగం చేసుకోవాలి**

**కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి**



**చౌటుప్పల్ ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి ):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఫిబ్రవరి 13 తేదీన మెగా జాబ్ మేలా నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని జాబ్ మేలా నిర్వాహకులు ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి సోమవారం వెల్లడించారు. ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వివిధ కంపెనీలతో మెగా జాబ్ మేళా ను ఈనెల 13న, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిప్లమా, ఐటిఐ, డిగ్రీ అర్హతలు కలిగి ఉండి ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఈ జాబ్ మేలాకు హాజరు కావచ్చు అన్నారు. జాబ్ మేలాకు హాజరయ్యే అభ్యర్థులు విద్య అర్హత కలిగిన సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు. తదితర వివరాల కోసం 63037 59414 సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిలువేరు సిలివేరు శ్రీనివాస్, అధ్యాపకులు బి పూజ, డి. పూజ,బి. శ్వేత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## జినుకుంట్ల లింగయ్య మృతికి సంతాపం



**నల్గొండ, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** సిపిఎం సీనియర్ నాయకులు జినుకుంట్ల లింగయ్య ఫిబ్రవరి 10 సోమవారం సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో మరణించారు. ఆయన మరణంనకు నల్గొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, నాగర్జున, సయ్యద్ హాశం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. జిన్కుంట్ల లింగయ్య కొయ్య అనంత రెడ్డి, చిలక రాజు మారయ్య నాయకత్వంలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పని చేశారని గుర్తు చేశారు. సిపిఎం నల్లగొండ డివిజన్ కమిటీ సభ్యులుగా, గీత కార్మిక సంఘం నల్లగొండ డివిజన్ కార్యదర్శిగా, అధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా, ధర్వేశిపురం గ్రామానికి సర్పంచ్ గా పని చేశారని చెప్పారు. కనగల్ మండలంలో అనేక గ్రామాలలో భూమి పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించారు. కనగల్ ఉద్యమ నిర్మాణంలో పాత్ర నిర్వహించారు. ఆయన మరణనికి సిపిఎం సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని తెలిపారు. తుది శ్వాస విడిచే వరకు అచంచల విశ్వాసంతో కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారు, ఆయన అంత్యక్రియలు కనగల్లు మండలం దర్వేశిపురం గ్రామంలో నేడు మధ్యాహ్నం జరుగుతాయని తెలిపారు.

## సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు విజయవంతం చేయండి



**మఠంపల్లి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీన జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు మరియు భోగి బండారో కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా తెలంగాణ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోతు నాగు నాయక్,సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు హాజరవ్వాలని స్థానిక ఎమ్మార్వో లావూరి మంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ ముందుగా మండలంలో ఉన్న గిరిజన సోదర సోదరీమణులందరికీ అన్ని వర్గాల ప్రజలకు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల శుభాకాంక్షలు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ ముఖ్య నాయకులు మాలోతు సైదా నాయక్ మాలోతు దశరధ నాయక్ భూక్య రఘురాం నాయక్ భూక్య మాంగు నాయక్ బానోతు బాలకృష్ణ నాయక్ బానోతు హాతి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్ల పీహెచ్సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

**డ్యూటీ డాక్టర్ సిబ్బంది లేకపోవడంపై ఆగ్రహం...!**

**24 గంటల ఆసుపత్రిలో ఒక్కరే సిబ్బంది పై మండిపాటు...**

**షోకాజ్ నోటిస్ ఇవ్వాలంటూ అధికారులకు ఆదేశం...!!**



**దామరచర్ల, ఫిబ్రవరి 10,( ప్రజా జ్యోతి ):** దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి పరిశీలనకు వచ్చిన కలెక్టర్కు 24 గంటల ఆసుపత్రిలో ఒక్కరే సిబ్బంది దర్శనమీయడంతో ఆగ్రహం వ్యక్తం చేసింది. డ్యూటీ డాక్టర్, ఏ ఎన్ ఎం, ఆయుష్ డాక్టర్ ఎక్కడ అంటూ ఆరా తీసింది. రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో ఉండాల్సిన మందుల స్టాకును పరిశీలించి స్టాక్ కు,లెక్కలకు పొంతన లేకపోవడం, కొన్ని మందులు ఫ్రీజర్ లో నిత్యం శితలీకరణ లో ఉంచాల్సి ఉండగా నల్లగా ఫంగస్ చేరి ఉండటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్, సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలంటూ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ జవహర్లాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.



# వరిలో త్వరగా వస్తున్న పిలకలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**- కంప సాగర్ పరిశోధన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు శ్రీధర్, సంధ్యారాణి**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిధిలోని కూచిపూడి ,రెడ్ల కుంట గ్రామాలలో వరిలో త్వరగా పిలకలు వస్తున్నాయి అనే సమాచారం మేరకు కంప సాగర్ పరిశోధన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు శ్రీధర్, సంధ్యారాణి పరిపొలాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ తో పాటు కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి లో వరిలో తల్లి కర్ర ముందుగా ఈనడానికి గల కారణాలు, నివారణ చర్యల గురించి తెలియజేశారు. నవంబర్ 20 కంటే ముందుగా వరి నారుమడి వేయడం వల్ల. ముదురు నారు అంటే 40 రోజులు దాటిన నారును నాటు వేయడం వల్ల. రైతులు వరి పొలం తయారు చేసేటప్పుడు అడుగు మందుతో పాటు సరిపడు యూరియా వేయకపోవడం వల్ల. భూమిలో పాస్పరస్ నిలువలు ఎక్కువగా ఉండటం వల్ల. చౌడు భూముల వలన. యాసంగి లో చలి తీవ్రత వలన. నీటి ఎద్దడి వలన. జింక్ పోషకాల లోపం వలన . వాతావరణంలో మార్పుల వలన. కొన్ని స్వల్పకాలిక రకాలలో ఫోటో సెన్సిటివిటీ వలన యాసంగిలో ఈ విధంగా జరుగుతుంది. నాటు వేసిన 40 నుంచి 45 మధ్యలో తల్లి , పిల్ల కర్రలు ఈనే అవకాశం ఉందని తెలియజేశారు . వీటి నివారణకు యాసంగి లో స్వల్పకాలిక రకాలు వేసుకోవాలి అనుకుంటే డిసెంబర్ మొదటి వారంలో నారుమడి వేసుకోవాలని,నారు 20 నుండి 25 రోజుల నారును నాటు వేసుకోవాలని తెలిపారు. తల్లి కర్ర ఈనటం గమనించినప్పుడు బూస్టర్ డోస్ గా ఎకరానికి 35 కిలోల యూరియా వేసుకోవాలని, ఒకవేళ రైతులు రెండో సారి యూరియా వేయనట్లయితే ఒక బస్తా యూరియా వేసుకొని తర్వాత పది రోజులలో మరొక బస్తా యురియాతో పాటుగా 25 కిలోల పొటాష్ కూడా కలిపి వేసుకోవాలి అన్నారు. జింకు లోపం లేకుండా ప్రతి యాసంగిలో ముడిజింక్ లు వేసుకోవాలని లేదా చిలామిన్ జింక్ ను రెండుసార్లు పిచికారి చేసుకోవాలని తెలిపా రు. ఒక వేళ నీరు లేక బెట్టకు గురైనట్లయితే స్వల్పకాలిక రకాలు ఇంకా త్వరగా అన్ని కర్రలు ఈని, కంకులు వేస్తాయని కావున ఎట్టి పరిస్థితుల్లో పొలం పొట్టకు గురికాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్, రైతులు సన్నిధానం, శ్రీనివాసరావు, రమణ, మధు, భాష, తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంకు కెనాల్ నుండి చెరువులు నింపాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంకు కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నుండి వారం రోజుల్లో అమరవాణి, అప్పాజీపేట దోమల పల్లి, కాకుల కొండారం, నర్సింగ్ బట్ల చెరువులను నింపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె బ్రాహ్మణ వెల్లెముల రిజర్వాయర్ ను పరిశీలించారు. అంతేకాక ఉదయ సముద్రం ఎడమ కాలువ పనులను సైతం పరిశీలించారు. ఇది వరకే చౌడంపల్లి చెరువును నీటితో నిపినందున చౌడంపల్లి చెరువును పరిశీలించడంతోపాటు, ఉదయసముద్రం పంపు హౌస్ నుండి బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ లోకి నీటిని ఎత్తిపోసే ప్రక్రియను సైతం జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో ఆమె మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ఎడమకాలువ డిస్ట్రిబ్యూటరీ నుండి వారం రోజుల్లో అమరవాణి అప్పాజీపేట, దోమలపల్లి చెరువులను నింపాలని అలాగే నీటిని కొనసాగిస్తూ కంచెన పల్లి చెరువు వరకు నీరు ఇవ్వాలని, నర్సింగ్ బట్ల చెరువులను సైతం నింపాలని చెప్పారు. అనంతరం అన్నపర్తి, బుద్ధారం చర్లపల్లి భీమా సముద్రాన్ని లింక్ చైన్ ఉన్న చెరువులను నింపేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ రెడ్డి ,డిఈ విఠలేశ్వర్, ఏఈ నవీన్, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ప్రాదేశికపోరు.. కసరత్తు షురూ

## ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం
## జిల్లాలో పెరిగిన ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలు
## జాబితాను వెల్లడించిన అధికారులు
## 1077817 మంది ఓటర్లు

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు జిల్లాలో అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలు పరిశీలిస్తూ.. మౌలిక వసతులపై ఆరా తీస్తున్నారు. ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బంది తదితర వివరాల జాబితాలను ఈ నెల 15లోపు రూపొందించనున్నారు. సోమవారం జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి జెడ్పిటిసి ఎంపిటిసి స్థానాలు, ఓటరు జాబితాను వెల్లడించారు. కాగా నల్లగొండ జిల్లాలోని జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాల్లో స్వల్ప మార్పులు జరిగాయి. గతంలో జిల్లాలో 31 మండలాలలో 349 ఎంపీటీసీ స్థానాలు, 31 జెడ్పిటిసి స్థానాలు ఉండేవి. ప్రస్తుతం 2 జెడ్పిటిసి స్థానాలు, 3 ఎంపిటిసి స్థానాలు పెరిగాయి. నల్లగొండ జిల్లాలో నూతనంగా గట్టుపల్, గుడిపల్లి మండలాలు ఏర్పాటు కాగా అదనంగా జెడ్పిటిసి స్థానాలు పెరిగాయి. అదేవిధంగా చింతపల్లి, మర్రిగూడ, మరో మండలంలో ఒకటి చొప్పున ఎంపిటిసి స్థానాల సంఖ్య పెరిగింది. అధికారులు వెల్లడించిన ప్రకారం ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో 33 జెడ్పిటిసి స్థానాలు, 352 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

**మహిళా ఓటర్లే అధికం...**

అధికారులు వెల్లడించిన ఓటర్ జాబితా ప్రకారం నల్లగొండ జిల్లాలో 1077817 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 533333, మహిళా ఓటర్లు 544429, ఇతర ఓటర్లు 55 మంది ఉన్నారు. కాగా మొత్తం ఓటర్లలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

**వసతుల ఏర్పాట్లకు ప్రతిపాదనలు...**



జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు, నీరు, ప్రహరీ వెలుతురు, ర్యాంపులు తదితర మౌలిక వసతులపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఎక్కడ ఏ అవసరం ఉందో గుర్తించి వాటిని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఓటర్ల ప్రకారం బ్యాలెట్ పేపర్లను భద్రపరిచారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఆయా రాజకీయ పార్టీల గుర్తులపైనే నిర్వహించనున్నారు. ఈ మేరకు బ్యాలెట్ పేపర్లపైనే పార్టీల గుర్తులు ముద్రించనున్నారు.

**ఎన్నికల సిబ్బందికి శిక్షణ...**

ఎన్నికలకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారి(పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి (ఓపీవో), రిటర్నింగ్ అధికారి(ఆర్వో), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి(ఏఆర్వో)లను త్వరలో నియమిస్తారు. జడ్పీటీసీ స్థానాలకు జిల్లా, ఎంపీటీసీ స్థానాలకు మండల స్థాయి గెజిజిటెడ్ అధికారులను ఆర్వో, ఏఆర్వో బాధ్యతలు అప్పగిస్తారు. రాష్ట్ర స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరంతా జిల్లా, మండలాల్లో ఎన్నికల సిబ్బందికి తరగతులు నిర్వహించనున్నారు.

**ఎల్లుండి నుండి శిక్షణ తరగతులు..**

జిల్లాలోని రిటర్నింగ్ అధికారులకు బుధవారం నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పి ఓ ఏపీ వాళ్లకు మండల స్థాయిలో శిక్షణ ఇస్తారని, ఈ ప్రక్రియ మొత్తం ఈనెల 15 లేదా16వ తేదీలోగా పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు.

## వరి పైరును పరిశీలించిన శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు



**మునగాల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): –** మునగాల మండల లోని తాడువాయి, వెంకట్రామాపురం గ్రామాలలో వరిలో త్వరగా పిలకలు వస్తున్నాయి అనే ఫిర్యాదు మేరకు కంప సాగర్ పరిశోధన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు శ్రీధర్, సంధ్యారాణి, వ్యవసాయ అధికారులు కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి రాజు తో పాటు కలిసి వరి పొలాలను పరిశీలించారు. యాసంగి లో వరిలో తల్లి కర్ర ముందుగా వినడానికి గల కారణాలు రైతులకు తెలియజేశారు. నవంబర్ 20 కంటే ముందుగా వరి నారుమడి వేయడం వల్ల, ముదురు నారు అంటే 40 రోజులు దాటిన నారును నాటు వేయడం వల్ల, రైతులు వరి పొలం తయారు చేసేటప్పుడు అడుగు మందుతో పాటు సరిపడు యూరియా వేయకపోవడం వల్ల, భూమిలో పాస్పరస్ నిలువలు ఎక్కువగా ఉండటం వల్ల, చౌడు భూముల వలన, యాసంగి లో చలి తీవ్రత వలన, నీటి ఎద్దడి వలన, జింక్ పోషకాల లోపం వలన, వాతావరణంలో మార్పుల వలన, కొన్ని స్వల్పకాలిక రకాలలో ఫోటో సెన్సిటివిటీ వలన యాసంగిలో ఈ విధంగా జరుగుతుంది అనినాటు వేసిన 40 నుంచి 45 మధ్యలో తల్లి మరియు పిల్ల కర్రలు ఈనే అవకాశం ఉందని తెలియజేశారు అదేవిధంగావీటి నివారణకు యాసంగి లో స్వల్పకాలిక రకాలు వేసుకోవాలి అనుకుంటే వారు డిసెంబర్ మొదటి వారంలో నారుమడి వేసుకోవాలని, నారు 20 నుండి 25 రోజుల నారును నాటు వేసుకోవాలనితల్లి కర్ర ఈనటం గమనించినప్పుడు బూస్టర్ డోస్ గా ఎకరానికి 35 కిలోల యూరియా వేసుకోవాలని, ఒకవేళ రైతులు రెండో సారి యూరియా వేయనట్లయితే ఒక బస్తా యూరియా వేసుకొని తర్వాత పది రోజులలో మరొక బస్తా యురియాతో పాటుగా 25 కిలోల పొటాష్ కూడా కలిపి వేసుకోవాలి, జింకు లోపం లేకుండా ప్రతి యాసంగిలో ముడిజింక్ లు వేసుకోవాలని లేదా చిలామిన్ జింక్ ను రెండుసార్లు పిచికారి చేసుకోవాలని, ఒకవేళ నీరు లేక బెట్టకు గురైనట్లయితే స్వల్పకాలిక రకాలు ఇంకా త్వరగా అన్ని కర్రలు ఈని, కంకులు వేస్తాయని కావున ఎట్టి పరిస్థితుల్లో పొలం పెట్టకు గురికాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శివకృష్ణ, నాగయ్య, సైదులు, ఉపేందర్ రావు, రెగంటి అరవింద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సాయి బాబా మందిరంలో నూతన గోశాల ప్రారంభం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి నగర్ లో గల శ్రీ సాయి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోశాల పూజలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పిసిసి డెలిగేట్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, ద్వార పూజ కు, గోశాల ప్రవేశం, గణపతి పూజ పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసన దీక్ష ధారణ, అఖండ స్థాపన, వాస్తు మండపారాధన, అగ్ని మదనం, రుద్ర హెూమం, వాస్తుబలి పర్యగ్నికరణ, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోశాలలో ఏర్పాటుచేసిన గోవులకు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద నిర్వహించారు. వేజెండ్ల వాస్తవ్యులు బ్రహ్మశ్రీ గూడూరి గోపికృష్ణ శర్మ



ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు కర్నాటి రవికుమార్ ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, మందిర అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, తల్లాడ వెంకటేశ్వర్లు, మొరిశెట్టి శ్రీనివాస్, గుండా రమేష్, నరేందర్ రెడ్డి, తల్లాడ రాంప్రసన్న, పటేల్ నరసింహారెడ్డి, రవీంద్రనాథ్, సైదులు, సూర్యనారాయణమూర్తి, నరసింహారావు, బొమ్మిడి శ్రీనివాస్, రాంబాబు, శ్రీరామ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సాయి గాయత్రిలో ఘనంగా జరిగిన సైన్స్ ఫ్రేర్.





**మునగాల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): –** మునగాల మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయాలు నేడు సైన్స్ ఫ్రేర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, పుర ప్రముఖులు అధికారులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి విద్యార్థుల చే తయారు చేయబడిన విద్యా అంశాలను పరిశీలించి విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 నమూనాలను తయారుచేసి విద్యార్థులు అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమాన్ని తిలకించి విద్యార్థులను ఆశీర్వదించిన పెద్దలందరికీ పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉషారాణి, ఏవో ప్రభాకర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు భావిభారత పౌరులు వారి సృజనాత్మకత దేశానికి ఎంతో అవసరమని ఇలాంటి నూతన ఆవిష్కరణలు మరెన్నో చేసి విద్యార్థులు దేశాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు కూడా ఉందని కోరుతూ పిల్లలందరినీ అభినందించారు.

## కెసిఆర్ ను కలిసిన గరిడేపల్లి బిఆర్ఎస్ శ్రేణులు



**గరిడేపల్లి, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎర్రవెల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో గరిడేపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రైతులు సోమవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బిఆర్ఎస్ నాయకులు రైతులతో ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పనితీరును, రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు, రైతులకు కెసిఆర్ స్వయంగా భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంపురం గ్రామ మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్, కార్యకర్త చెవుల వీరబాబు, వెలిదండ గ్రామ శాఖ అధ్యక్షులు పెండెం వీరాస్వామి ప్రధాన కార్యదర్శి దేవర బాలకృష్ణ ఉపాధ్యక్షులు చనగాని రామ్ మోహన్ యూత్ నాయకులు గడ్డం అనిల్, గండు నరేష్, మండల ఎస్సీ సెల్ గుంటి వెంకటేశ్వర్లు, ధర్మయ్య, మహేష్, వెంకన్న, అంజి, శోభన్, జనయ్య, సతీష్, బాలరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11న సినీ స్వరాభిషేకం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** సోమవారం సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాల్ భవన్ లో సినీ గాయకులు ఘంటసాల, ఎన్ టి ఆర్, ఏ ఎన్ ఆర్, బాల సుబ్రహ్మణ్యం వర్ధంతి, జయంతుల సందర్భంగా వారిని స్మృతిస్తూ సినీ స్వరాభిషేకం సుస్వరాల నీరాజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ప్రముఖ గాయకులు బుర్రి వికాస్, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు తెలిపాం టు. సోమవారం బాల భవన్ లో ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో కళల అభివృద్ధిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకు లు హమీద్ ఖాన్, బండారు వీరు నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ వెంకటరామాపురం గ్రామకమిటీ ఏకగ్రీవఎన్నిక

**ఎమ్మార్పీఎస్‌గ్రామ శాఖఅధ్యక్షుడిగా జిల్లేపల్లి నాగీబీ**

**ప్రధానకార్యదర్శిగా: మామిడాల నాగరాజు**



**మునగాల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): –**మునగాల మండలంలోని వెంకటరాంపురం గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నీ ఎమ్మార్పీఎస్ మునగాల మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ,మరియు ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎం. ఎస్. పి. జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, లు పాల్గొని, ఈసందర్భం గామాట్లాడుతూ, వెయ్యిగొంతులు,లక్షడప్పులు సాంస్కృతిక ప్రదర్శనసభకు మందకృష్ణ మాదిగ నుండి ఏక్షణంలోనైనా పిలుపు రావచ్చు,ఈలోపుమన ఆయు ధాలుఅయినటువంటి డప్పు,చిర్ర,చిటికెనపుల్ల, ను తయారు చేసుకొని సిద్ధంగా ఉండా లని. బావితరాల,మనబిడ్డలకు అందించే ఫలాలు దగ్గర్లోనే ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనకు రావలసిన న్యాయబద్ధమైన మన వాటా 11% ఇచ్చేవరకు అన్నగారు ఏ ఆదేశాలుఇచ్చినావాటిని తూచా తప్పకుండాపాటించి మన ఉద్యమాన్ని మందకృష్ణ మాదిగ ఆశయాలని సాధించాలనికోరారు, గ్రామశాఖఅధ్యక్షులుగా జిల్లేపల్లి నాగి, ఉపాధ్యక్షులుగా చింత సైదులు, గ్రామప్రధానకార్యదర్శిగా మామిడాల నాగరాజు, కార్యదర్శ రేడపంగ్ లింగయ్య ,కోశాధికారి జిల్లేపల్లి వీరబాబు, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారి తెలిపారు.

## కొనసాగుతున్న వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



**మఠంపల్లి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలులో భాగంగా రెండవ రోజు సోమవారం నాడు వేదపండితుల మంత్రోవత్సవాల మధ్య సుప్రభాత సేవ,మండపారాదన,నిత్య హోమం,ధ్వజారోహణం,నవగ్రహ మండపారాధన,విష్ణు సహస్రనామ పారాయణం,విశేష అలంకరణ,అర్చన గంధంతో అలంకరణ,నీరాజనం మంత్రపుష్పం,తీర్థ ప్రసాదం వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ సింగారపు సైదులు,కార్యనిర్వాహణాధికారి నాగేళ్ల శంభిరెడ్డి,కమిటీ సభ్యులు కంచాల వీరారెడ్డి,ఉబ్బ పెల్లి సైదులు,పుట్టపాకల మల్లేశ్వరి, ఐతేగాని శివయ్య,భక్తులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవం సందర్భంగా బంగారపు నేత్రం బహుకరణ.



**మునగాల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): –** మండల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో హరే రామ నామ సంకీర్తన 65వ వార్షికోత్సవ సందర్భంగా దేవాలయానికి పెనుగొండ విశ్వనాథం కుమార్తె మరియు అల్లుడు పబ్బిశెట్టి ప్రసాదు ఉదయ వీర లక్ష్మీ దంపతులు స్వామివారికి 45 వేల రూపాయల విలువగల బంగారపు నేత్రాన్ని బహుకరించారని ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంధం అంజయ్య కమిటీ సభ్యులు వేట సైదారావు, శర్మ, బోనాల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రాధ రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

**నాంపల్లి, ఫిబ్రవరి,10(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద శ్రీ రాధ రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ముందుగా అఖండ దీపారాధన, గరుడ ధ్వజం జెండా రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి ఎగురవేశారు. అనంతరం శ్రీ రాధా రుక్మిణి ఎదుర్కోలు నిర్వహించినారు. నక్క భువనేశ్వరు దంపతులు, పిల్లలమర్రి సత్యనారాయణ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు పెద్దిరెడ్డి మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గుణమోని సత్తయ్య, నాంపల్లి హనుమంతు, సంఘం గణేష్, పున్నం కోటయ్య దంపతులు, పిల్లలమర్రి కిరణ్ కుమార్,సుదర్శన చారి, కిట్టు ,హరీష్, భక్తులు స్థానికులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించి తరించారు. అనంతరం స్వాములవారి ఆశీర్వాదాలు పొందారు.



# నాంపల్లి మండలంలో 33 మంది ఎమ్మెల్సీ ఓటర్లు



**నాంపల్లి,ఫిబ్రవరి,10(ప్రజా జ్యోతి):** వరంగల్ –ఖమ్మం –నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాంపల్లి మండలంలో 33 మంది ఓటర్లు ఉన్నారని నాంపల్లి తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్ సోమవారం తెలిపారు. 29 మంది పురుషులు, 04మంది మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకుంటారని తెలిపారు. ఫిబ్రవరి 27న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ 178లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎమ్మార్వో తెలిపారు.

# మోసపోయిన బాధితుల.. సమస్యలను పరిశీలించిన ఎస్పీ

***జిల్లా పోలీస్ కార్యాలయం గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్***

**నల్గొండ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపాయిన 9 మంది బాధితులు పిర్యాదు చేయడం జరిగింది. వీరిలో ఒక బాధితుడు అధిక వడ్డీ ఆశకు ఇన్వెస్ట్మెంట్ ఆప్లో కొంత డబ్బు పెట్టుబడి పెట్టగా,ఇతనికి కొంత డబ్బు ఇచ్చి ఆశ చూపించారు. తద్వారా ఇంకా కొంత ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టగా వాటిని తిరిగి ఇవ్వకుండా మోసపోయానని పిర్యాదు. మరొక పిర్యాది అమెజన్ పే ద్వారా అతనికి తెలియకుండా క్రెడిట్ కార్డులో ద్వారా ఐ ఫోన్ కొన్నట్లు డబ్బులు పోయాయి అంటూ ఒక పిర్యాదు,బజాజ్ ఫైనాన్స్ అంటూ ఫోన్ కాల్ చేసి 2 లక్షలు లోన్ ఆఫర్ ఉంది అంటూ ముందుగా కొంత డబ్బులు చెల్లించాలని చెప్పగా బాధితుడు డబ్బులు పంపగా



ఏలాంటి లోన్ ఇవ్వకుండా మోసపోయానని ఒక బాధితుడు, ఇన్స్టాగ్రమ్ పేస్ అకౌంట్ క్రియేట్ చేసి చేడుగా ప్రచారం చేస్తున్నారని ఒక పిర్యాదు, చైన్ సిస్టమ్ ద్వారా ముందుగా కొంత అమౌంట్ కట్టించుకుని మిగతా వారిని జాయిన్ చేయించాలని, వాళ్ళు జాయిన్ అయ్యాక ఎవ్వరికీ ఏలాంటి అమౌంట్ ఇవ్వకుండా మోసం చేశారని వివిధ రకాలుగా బాధితులు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. అధిక వడ్డీ ఆశ, సులువుగా లోన్లు ఇప్పిస్తామంటూ, చైన్ సిస్టం ద్వారా అధికంగా డబ్బు సంపాదించ వచ్చు అంటూ సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎవరైనా బాధితులు సైబర్ మాసాలకు గురి అయితే వెంటనే 1930గాని, https://www.cybercrime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు. ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయగలరని తెలిపారు.